manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 238 | శుక్రవారం | 07.03.2025



# సీఎం పర్యటనపై సమీక్ష

- **పనులను వేగవంతం చేయాలి**
- **స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం**

**జనగామ, మన చౌరాస్తా :** ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనపూర్ (స్టేషన్) పర్యటనకు రానున్న నేపథ్యంలో చేపట్టాల్సిన పనులపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆర్డీఓలు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాదాపు రూ.816 కోట్లతో ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గానికి వివిధ కార్యాలయాలు, అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని, అందుకు సంబంధించిన వాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందన్నారు. వంద పడకల ఆసుపత్రి, యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బంజారా భవన్, సమీకృత రెవెన్యూ డివిజన్ కార్యాలయ సముదాయం, విద్యుత్ సబ్ స్టేషన్, ఏడు మండలాల వారీగా ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ ఇళ్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా మంజూరైన రోడ్లకు, చిల్పూర్, వేలేరు మండలాల్లో ఎంపీడీఓ కార్యాలయలకు శంకుస్థాపనలు చేయనున్నారని తెలిపారు. ఇందుకు ప్రణాళికాబద్ధంగా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. మహిళా సాధికారత దిశగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు సౌర విద్యుత్ ప్లాంట్, పెట్రోల్ బంక్ లకు శంకుస్థాపనకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఆయా పనులను శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరుగుతుందని వెల్లడించారు. అలాగే తగు జాగ్రత్తలతో అన్ని ఏర్పాట్లను పక్కాగా నిర్వహించాలని, ఈ పర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో ఆర్డీఓలు గోపిరామ్, వెంకన్న, ఏసీపీ భీం శర్మ, పీడీ డిఆర్డిఓ వసంత, డిఎంహెచ్ఓ మల్లికార్జున రావు, డిపిఓ స్వరూప, హౌసింగ్ పీడీ మాత్రు నాయక్, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, పోలీసు అధికారులు, తహసీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## రంజాన్ మాసం పవిత్రమైంది

- **జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్**
- **ఏక్ మినార్ మక్కా మసీద్‌లో ఘనంగా ఇఫ్తార్**



## ఎల్ఆర్ఎస్ ఉన్న స్థలాలకే ప్రభుత్వ అనుమతులు

- **మార్చి 31 లోగా రుసుము చెల్లించిన వారికి 25శాతం తగ్గింపు**
- **కలెక్టర్ రిజ్వాన్ బాషా**

**జనగామ, మన చౌరాస్తా :** మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఎల్ఆర్ఎస్ పై అవగాహన కల్పించేందుకు సంబంధిత అధికారులతో మున్సిపల్ ప్రత్యేక అధికారి ఆదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ రియల్ ఎస్టేటర్లకు, భూ విక్రయ దారులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 62 వేల దరఖాస్తులు ఎల్ఆర్ఎస్ కు వచ్చాయన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలో 16 వేల దరఖాస్తులు వచ్చాయని, అందులో 3వేల దరఖాస్తులను పరిష్కరించామన్నారు. అనధికార వెంచర్లలో 10 శాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయినవారు మిగతా ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటు ఎల్ఆర్ఎస్ కు రుసుము చెల్లించినచో 25 శాతం రాయితీ సదుపాయం వర్తిస్తుందన్నారు. సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మార్చి 31 లోగా ఈ సేవలను పొందవచ్చునన్నారు. మున్సిపల్, కలెక్టరేట్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లు పెట్టామని, సందేహాల నివృత్తికి జిల్లా కలెక్టరేట్లో సహాయ కేంద్రం నెంబర్ 9948187334, జనగామ పురపాలక సహాయ కేంద్రం నెంబర్ 8978207205 లో సంప్రదించవచ్చునని తెలియజేశారు. ఎల్ఆర్ఎస్ కోసం చేసుకున్న దరఖాస్తులలో చెల్లించిన సొమ్ములో తిరస్కరణ పొందిన దరఖాస్తులకు 10 శాతం మినహాయింపు చేసి మిగతా నగదు తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. సమావేశంలో జనగామ ఆర్డీవో గోపి రామ్, డిటిసిపిఓ వీరస్వామి, జనగామ, స్టేషన్ ఘన్పూర్ మున్సిపల్ కమిషనర్లు వెంకటేశ్వర్లు, రవీందర్, సబ్ రిజిస్టార్లు, తహసీల్దారులు, రియల్ ఎస్టేటర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



General News

# రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది

**- జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్**





**జనగామ, మన చౌరాస్తా :** రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. గురువారం జనగామ పట్టణ కేంద్రంలోని గిర్నిగడ్డలో ఏక్ మినార్ మక్కా మసీద్‌లో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మసీద్ ప్రెసిడెంట్ మహమ్మద్ జమాల్ షరీఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ కార్యక్రమానికి జనగామ జిల్లా డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ నితిన్ పండరి చేతన్, సీఐ దామోదర్ రెడ్డి, ఎస్ ఐ రాకేష్ ఇతర ముస్లిం పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ముస్లింలకు రంజాన్ నెల పవిత్రమైందని, ప్రపంచ మానవాళికి శాంతిని చేకూర్చే మహమ్మద్ ప్రవక్త బోధనలు వారి అనుసరించే పద్ధతులను పాటిస్తూ నెల రోజులు ఉపవాస దీక్షతో ఉండి ఎంతో భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలను నిర్వహిస్తూ అల్లాకు ప్రీతిపాత్రులుగా ఉంటారని అన్నారు. ఈ పవిత్ర రంజాన్ మాసంలో జకాత్, ఫిత్రా ఇతర అనేకమైన దానగుణాలతో తోటి వారికి సహాయపడుతూ అందరిని సంతోషపరిచే విధంగా ఉంటారన్నారు. అనంతరం ఏక్ మినార్ మక్కా మసీద్ ముతవల్లి జమాల్ షరీఫ్ అడ్వకేట్, ముస్లిం డెవలప్మెంట్ అధ్యక్షుడు జమాల్ షరీఫ్ మాట్లాడుతూ ఏక్ మినార్ మక్కా మసీదులో 5 రోజుల షబీన పూర్తి చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందుకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అంకుశావళి, తహసీన్, ఖలీల్, అహ్మద్ షరీఫ్, కలీముద్దీన్, ముజ్జు, ఆసీఫ్, అజీమ్, అలీమ్, గాలిబ్ మొహియుద్దీన్, సలీముద్దీన్ , ఖాజా ముజ్జ హిదుద్దీన్, ఇర్షాద్, అబ్దుల్ మన్నాన్, సల్మాన్ , ముఫ్తీ మౌలానా ఆన్సర్, అసీఫ్, గౌసి, ఇక్బాల్, ఇనాయత్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రైమరీ స్కూల్‌లో వంటశాల ప్రారంభం

**లింగాలఘణపురం, మన చౌరాస్తా:** లింగాలఘణపురం పూర్వ విద్యార్థుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ప్రైమరీ స్కూల్ ఆవరణలో నిర్మించిన వంటశాలను గురువారం ప్రారంభించారు. వంట గది నిర్మాణ దాత ప్యాట రవి తల్లిదండ్రులు పద్మ , భిక్షపతి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ వంటశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ హెడ్ మాస్టర్ మార్తా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్యాట రవి మాట్లాడుతూ తాను చదువుకున్న స్కూల్ కు వంటశాల నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉన్నప్పుడే బాగా చదువుకోగలరని అన్నారు. కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో విష్ణుమూర్తి ,హై స్కూల్ హెడ్ మాస్టర్ మల్లికార్జున్, పేరెంట్ కమిటీ చైర్మన్ ప్యాట సరిత, మాజీ ఎంపీటీసీ భిక్షపతి, నేలపోగుల మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, మార్కెట్ కమిటీ మెంబర్ శ్రీలత రెడ్డి, మాజీ సర్పంచ్ కేమిడి సాయిమల్లయ్య, బండ్ల గూడెం మాజీ సర్పంచ్ కాటమ్ విజయ్ కుమార్, నల్ల నర్సయ్య, పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక కన్వీనర్ చెన్నూరు మల్లేశం, ఎమ్మార్పీఎస్ నాయకులు రాగళ్ల ఉపేందర్, ఆర్ పి టీవీ చైర్మన్ ప్యాట రాజు, పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక ప్రతినిధులు ఏదునూరి వీరన్న, కుంటి రామచందర్, ఎదునూరి నాగరాజు, బోయిని రమేష్, సంజీవ, కార్తీక్ , యాకన్న, వసంత్, శేఖర్, మధు, నాగరాజు, ఆనంద్, రమేష్, సత్యనారాయణ, సంపత్ రెడ్డి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

**చేర్యాల, మన చౌరాస్తా :** జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 12వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ పచ్చి మడ్ల సతీష్, మాజీ వార్డ్ మెంబర్ సుద్దాల లక్ష్మణ్, బుట్టి భాగయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కొమ్మూరి కండువా కప్పి గురువారం రోజున పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట డీసీసీ ప్రధాన కార్యదర్శి పురుమ ఆగంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, మండల అధ్యక్షుడు కొమ్ము రవి, పీఏసీఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ, మాజీ కౌన్సిలర్ ముస్తాల యాదగిరి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందిగా రాకేష్ కృష్ణ, అందె నాని బాబు, కర్క సంతోష్, బండి శ్రీనివాస్, కనుకయ్య, భాను, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల కోడ్ ఎత్తివేత

**జనగామ, మన చౌరాస్తా :** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఎత్తేశారు. ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియామవళి కింద ఉన్న ఆంక్షలను ఎత్తివేసినట్లు వెల్లడించారు.



# మహిళలకు చట్టలపై అవగాహన ఉండాలి

**జనగామ టౌన్, మన చౌరాస్తా :** మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ విక్రమ్ అన్నారు. గురువారం మహాత్మా గాంధీ పూలే ట్రైబల్ వెల్ఫేర్ ఉమెన్స్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా పీవోఎస్‌హెచ్, పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం, పరిహారం చట్టంపై డిగ్రీ విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ పనిచేస్తున్న ప్రదేశంలో పది మందితో కూడిన ఒక కమిటీ ఉండాలన్నారు. ఆ కమిటీలో సగం మంది మహిళలు ఉండాలిని, మహిళలకు ఏదైనా సమస్య వస్తే కమిటీ ముందు రాత పూర్వకంగా చెప్పాల్సి ఉంటుందన్నారు. మహిళల చట్టాలపై వివరిస్తూ ఫండమెంటల్ రైట్స్, ఫండమెంటల్ డ్యూటీస్ గురించి మహిళలకు వివరించారు. వరకట్నం నిషేధ చట్టం, స్త్రీ హక్కులు, వివాహ మహిళ తన భర్త ఇంట్లో ఉండే హక్కు గురించి వివరించారు. అలాగే గర్భంలో ఉన్న శిశువు ఆడ లేదా మగ అనేది తెలుసుకోరాదన్నారు. తెలుసుకోవడానికి ప్రయత్నించిన దానికి సహకరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలకు పోరాడే శక్తి కలిగి ఉండాలని, అలాగే హెల్త్‌ను కాపాడుకుంటూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. అనంతరం బాలికలతో మీకు ఏమన్నా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్యలు ఉంటే తెల్ల కాగితంపై రాసి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ జనగామకు అందజేసిన వెంటనే తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమానికి చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ మంచాల రవీంద్ర, డిగ్రీ కాలేజీ లెక్చరర్స్ లావణ్య, జి.శివప్రసాద్, ఇందిర, శైలజ, ఉషారాణి, మానస ప్యార లీగల్ వాలంటరీ బి.శేఖర్ పాల్గొన్నారు.

